నమస్తే తెలంగాణ
హైదరాబాద్, మంగళవారం 7 మే 2024
TUESDAY, MAY 7, 2024

## గుట్టలో లక్ష్మీనరసింహుల నిత్య తిరుకల్యాణం

యాదగిరిగుట్ట, మే 6 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్ల నిత్య తిరుకల్యాణోత్సవాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. లక్ష్మీసమేతుడైన నారసింహుడిని ఆరాధిస్తూ సుమారు గంటన్నరకు పైగా నిత్య తిరుకల్యాణతంతు జరిపించారు. తెల్లవారుజామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి ఉదయం ఆరగింపు చేపట్టారు. స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. స్వామికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శనభాగ్యం కల్పించారు. సాయంత్రం స్వామివారికి తిరువీధి, దర్బార్ సేవలు నిర్వహించారు. రాత్రివేళ స్వామివారికి తిరువరాధన చేపట్టారు. పాతగుట్టలో నిత్యారాధనలు జరిపారు. రామలింగేశ్వరస్వామి ఆలయంలో పరమశివుడు, స్పటిక లింగేశ్వరుడికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. సుమారు 9 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. ఆలయ ఖజానాకు రూ.23,32,660 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈఓ భాస్కర్‌రావు తెలిపారు.


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

## కాంగ్రెస్ మోసపూరిత మాటలను నమ్మొద్దు

- భువనగిరిలో బీఆర్ఎస్ గెలుపు ఖాయం
- మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

మోటకొండూర్, మే 6 : కాంగ్రెస్ మోసపూరిత మాటలను నమ్మి మరోసారి మోసపోవద్దని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం మండలంలోని ముత్తిరెడ్డిగూడెంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అమలుగాని గ్యారెంటీలతో మోసం చేసి అధికారంలోకి వచ్చిందని, ఆ పార్టీకి బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని అన్నారు. భువనగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కలిసికట్టుగా పనిచేసి అధిక మెజార్టీతో గెలిచేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సూదగాని హరిశంకర్‌గౌడ్, నార్మాక్స్ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొట్ల యాదయ్య, నియోజకవర్గ సమన్వయకర్త గుజ్జ యుగంధర్‌రావు, నాయకులు పైళ్ల సత్యనారాయణరెడ్డి, దూదిపాల రవీందర్‌రెడ్డి, మంత్రి రాజు, ఆడెపు విజయ, శ్రీనివాస్‌రెడ్డి, పాండు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల కన్వీనర్ నర్రి నర్సింహ

## క్యామ మల్లేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- బీఆర్ఎస్ మండల కన్వీనర్ నర్రి నర్సింహ

సంస్థాన్ నారాయణపురం : బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ మండల కన్వీనర్ నర్రి నర్సింహ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్‌లో ఉన్నత పదవులు అనుభవించిన నాయకులు ప్రభుత్వం మారి నాలుగు నెలలు గడవక ముందే పార్టీని వీడడం సిగ్గుచేటని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు కూసుకుంట్ల సత్తిరెడ్డి, మన్నె ఇంద్రసేనారెడ్డి, శివరాత్రి సాగర్, గడ్డం మురళీధర్‌రెడ్డి, జక్కిడి ధన్వంత్ రెడ్డి, పల్లె గోవర్ధన్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు లారీ భిక్షం, తెలంగాణ భిక్షం, వడ్డేపల్లి రాములు పాల్గొన్నారు.

## ఈదురు గాలుల వర్షానికి తీవ్ర నష్టం

సంస్థాన్ నారాయణపురం, మే 6 : మండల వ్యాప్తంగా ఆదివారం సాయంత్రం కురిసిన ఈదురు గాలుల వర్షానికి తీవ్ర నష్టం వాటిల్లింది. పలు చోట్ల చెట్లు కూలిపోయాయి. స్తంభాలు ఇరిగిపడ్డాయి. మండలంలోని దుబ్బల గ్రామానికి చెందిన మల్లేపల్లి లక్ష్మారెడ్డి కోళ్ల ఫామ్, మండల కేంద్రానికి చెందిన ఉప్పల కృష్ణ కోళ్ల ఫామ్ షెడ్లు పూర్తిగా కూలిపోయాయి. దాదాపు రూ.30 లక్షల నష్టం వాటిల్లినట్లు రైతులు తెలిపారు. కూలిన కోళ్ల ఫామ్ షెడ్లను తాసీల్దార్ కృష్ణయ్య సోమవారం పరిశీలించి రైతుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.


సంస్థాన్‌నారాయణపురం : దుబ్బల గ్రామంలో కూలిన లక్ష్మారెడ్డికి చెందిన కోళ్ల ఫామ్ షెడ్డు

### కూలిన కోళ్ల ఫామ్ పరిశీలన

అడ్డగూడూరు : మండలంలోని మానాయికుంటలో మేడబోయిన లింగయ్యకు చెందిన కోళ్ల ఫామ్ కూలిపోవడంతో ఎమ్మెల్యే మందుల సామేల్ సోమవారం కోళ్లఫామ్‌ను పరిశీలించారు. రూ.4లక్షల ఆస్తినష్టం జరిగినట్లు బాధితుడు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాధితుడికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పోలెబోయిన లింగయ్యయాదవ్, నాయకులు బాలెంల సైదులు, మేకల పవన్ పాల్గొన్నారు.


అడ్డగూడూరు : మానాయికుంటలో కూలిన కోళ్ల ఫామ్ షెడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్


## బావిలో దూకి వివాహిత ఆత్మహత్య


నాగ(ఫైల్)

యాదగిరిగుట్ట, మే 6 : భర్త వేధింపులు తాళలేక ఓ వివాహిత బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన యాదగిరిగుట్ట పట్టణంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని యాదగిరిపల్లి ఎస్సీ కాలనీకి చెందిన బూడిద యాదయ్య, దేవమ్మ రెండో కుమార్తె నాగ(25)కు ఐదేండ్ల క్రితం జనగామ జిల్లా నాగారం గ్రామానికి చెందిన ఆర్‌ఎంపీ గడిపె ప్రవీణ్‌తో వివాహం జరిగింది. వీరికి 3 ఏండ్ల కుమారుడు, 6 నెలల కుమార్తె ఉన్నారు. కొన్నేండ్లు వీరి వైవాహిక జీవితం సాఫీగా సాగినా.. భర్త ప్రవీణ్ అదే ప్రాంతానికి చెందిన ఓ అమ్మాయితో వివాహేత సంబంధం పెట్టుకోవడం తెలిసి భార్య నాగ మనోవేధనకు గురైంది. వివాహేతర సంబంధం వద్దని పలుమార్లు వేడుకన్నా భర్త ఏ మాత్రం పట్టించుకోలేదు. విరక్తి చెందిన నాగ భర్తను వదిలి గత శుక్రవారం తల్లిదండ్రుల గ్రామమైన యాదగిరిపల్లికి వచ్చింది. గత రెండ్రోజులుగా ఆత్మహత్య చేసుకోవాలని ప్రయత్నించినా ఫలించలేదు. చివరికి సోమవారం మధ్యాహ్నం ఇంటి సమీపంలోనే ఉన్న వ్యవసాయ బావిలో దూకింది. ఇదే సమయంలో అటుగా వెళ్తున్న యాదగిరిగుట్ట హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ ప్రభాకర్, డ్రైవర్ శంకర్ వెంటనే బావిలోకి దూకి ఆమెను బయటికి తీశారు. స్పృహ కోల్పోయిన ఆమెకు సీపీఆర్ చేసి వెంటనే ప్రైవేట్ వాహనంలో భువనగిరి ఏరియా దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి తండ్రి యాదయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పట్టణ సీఐ రమేశ్ తెలిపారు.


భువనగిరి కలెక్టరేట్ : వీరవెల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


యాదగిరిగుట్ట : ఈవీఎంలో కారు గుర్తును చూపి ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


మోత్కూరు : దత్తప్పగూడెంలో కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎఫ్‌ఎస్‌సీఎస్ చైర్మన్ అశోక్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమేశ్

# ఇంటింటికీ బీఆర్ఎస్

- నమూనా బ్యాలెట్ చూపుతూ ఓట్ల అభ్యర్థన
- పార్టీ శ్రేణులకు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

భువనగిరి కలెక్టరేట్, మే 6 : ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ శ్రేణులు ముమ్మర ప్రచారం చేస్తున్నాయి. నమూనా బ్యాలెట్ చూపుతూ ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్నారు. బీఆర్ఎస్ శ్రేణులకు ఓటర్లు బ్రహ్మరథం పడుతున్నారు. భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్ గెలుపు కోసం సోమవారం భువనగిరి మండలంలోని వీరవెల్లి, చీమలకొండూరు, ముస్త్యాలపల్లి, తుక్కాపురం, గౌస్‌నగర్, ఎర్రంబల్లి గ్రామాల్లో ముమ్మర ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగాం పాండు మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే ప్రజారంజక పాలన సాధ్యమని పేర్కొన్నారు. అవినీతి, అబద్ధాల కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. మచ్చలేని నాయకుడు, బడుగు, బలహీన వర్గాల అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో జడ్పీటీసీలు సుబ్బూరు బీరుమల్లయ్య, పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నల్లమాస రమేశ్‌గౌడ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు చందుపట్ల రాజేశ్వర్‌రావు, బల్గూరి మధుసూదన్‌రెడ్డి, కేశపట్నం రమేశ్, అబ్బగాని వెంకట్‌గౌడ్, సిలివేరు ఏసు, పుట్ట వీరేశ్‌యాదవ్, అతికం లక్ష్మీనారాయణగౌడ్, కంచి మల్లయ్య, కంకల కిష్టయ్య, చింతల శ్రీనివాస్‌రెడ్డి, రేగు వెంకటేశ్, సిలివేరు మధు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : పట్టణంలోని పలు వార్డుల్లో బీఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, నాయకులు ర్యాకల రాజు, ఆరె శ్రీధర్, కాంటేకార్ పవన్ పాల్గొన్నారు.


అడ్డగూడూరు : కొండంపేటలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మోత్కూరు : కాంగ్రెస్ మాయ మాటలను ప్రజలు నమ్మొద్దని మోత్కూరు ఎఫ్‌ఎస్‌సీఎస్ చైర్మన్ కంచర్ల అశోక్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని దత్తప్పగూడెంలో బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఎన్నికల హామీల అమలు ఇప్పటికీ దిక్కులేదన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్పి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్ష, కార్యదర్శులు పొన్నెబోయిన రమేశ్, గిరగాని శ్రీను, మహిళా విభాగం అధ్యక్షురాలు మల్లం అనిత, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బుషిపాక లక్ష్మి, నార్మాక్స్ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహారెడ్డి, నాయకులు కొండ సోంమల్లు, మర్రి అనిల్‌కుమార్, బండి వెంకటేశ్, ఎలుగు గంగుమల్లు, సాజిద్, సత్తయ్య పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని కోరుతూ సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని మాధవనగర్, భద్రావతికాలనీలో పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓటర్లకు నమూనా ఈవీఎం చూపిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాతుక లింగస్వామి, కౌన్సిలర్ గుండు మధు, కర్నాటి రవీందర్, దేవరాయ కుమార్, నాయకులు చిట్టిపోలు శ్రీనివాస్, వంగూరి పెంటయ్య, పగిడిమర్రి పాండు, రమేశ్ పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని బేగంపేటలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ అభ్యర్థి క్యామ మల్లేశ్ కారు గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి భోగ హరినాథ్, గ్రామ శాఖ అధ్యక్షుడు నీల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ పంప కరుణాకర్, ఎంపీటీసీ లేగల శ్రీలతానర్సింహులు, నాయకులు మంత్రాల సుమన్, చిగురు గణేశ్, బాలరాజు, మల్లేశ్, జిల్లా ఆంజనేయులు పాల్గొన్నారు.


వలిగొండ : మండలంలోని దాసిరెడ్డిగూడెం, చిత్తాపురం, వర్కట్‌పల్లి, గోకారం, వెల్వర్తి, టేకులసోమారంలో బీఆర్ఎస్ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. క్యామ మల్లేశ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, నాయకులు మొగుళ్ల శ్రీనివాస్, పనుమటి మమతానరేందర్‌రెడ్డి, కొమిరెల్లి సంజీవరెడ్డి, మద్దెల మంజుల, కృష్ణ, అంజిరెడ్డి, ఉప్పలయ్య పాల్గొన్నారు.

బొమ్మలరామారం : బీఆర్ఎస్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి మాడావత్ రాజు కోరారు. మండలంలోని కంచల్‌తండాలో బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌కు ఓటు వేయాలని కోరుతు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మహేందర్‌నాయక్, మోహన్‌నాయక్, శ్రీను నాయక్, వినోద్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు.

భువనగిరి అర్బన్ : కారు గుర్తుపై ఓటు వేసి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని బీఆర్ఎస్ నాయకుడు సుభాశ్ కోరారు. సోమవారం పట్టణంలోని 23వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్ : క్యామ మల్లేశ్ గెలుపు కోరుతూ మండలంలోని ఎస్.లింగోటంలో బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు ఢిల్లీ మాధవరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల శంకరయ్య, తూర్పుంటి యాదయ్య, బాతరాజు లింగస్వామి, పల్చం రమేశ్, బాతరాజు యాదమ్మ, మాజీ వార్డు సభ్యులు మహేశ్, మల్లయ్య వెంకట్‌రెడ్డి, మహేంద్రనాథ్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండలంలోని కొండంపేట, అజీంపేటలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. గత పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని ఓటర్లకు వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ దర్శనాల అంజయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చౌగోని సత్యంగౌడ్, నాయకులు పాల్గొన్నారు.


భూదాన్‌పోచంపల్లి : మాధవనగర్ భద్రావతికాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


వలిగొండ : వర్కట్‌పల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


బొమ్మలరామారం : కంచల్‌తండాలో నమూనా బ్యాలెట్ చూపి ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు

## బీజేపీ అధికారంలోకి వస్తే దేశానికే ప్రమాదం

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం


రోడ్ షోలో మాట్లాడుతున్న తమ్మినేని వీదభద్రం

రామన్నపేట, మే 6 : బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని బహిరంగంగా చెప్పడం దేశాన్ని ప్రమాదంలోకి నెట్టడమేనని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో భువనగిరి ఎంపీ అభ్యర్థి జహంగీర్‌తో కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పండించిన పంటకు మద్దతు ధర ఇవ్వాలని ఢిల్లీలో ఉద్యమం చేపడితే ఏడు వందల మంది రైతులను పొట్టన పెట్టుకున్న చరిత్ర బీజేపీది అన్నారు.

భిన్నత్వంలో ఏకత్వాన్ని దెబ్బతీసే ఫాసిస్టు విధానాలకు బీజేపీ తెర లేపుతుందన్నారు. రైతు కార్మిక వ్యతిరేక చట్టాలతో అదానీ, అంబానీలకు దేశ సంపదను దారాదత్తం చేస్తుందన్నారు. ప్రజల పక్షాన పోరాడే జహంగీర్‌ను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు చెరుపల్లి సీతారాములు, తుమ్మల వీరారెడ్డి, పైళ్ల ఆశయ్య, మేక అశోక్‌రెడ్డి, కల్లూరి మల్లేశం, జెల్లల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, నాగటి ఉపేందర్, కూరెళ్ల నర్సింహాచారి, బోయిని ఆనంద్, మీర్ ఖాజా, కల్లూరి నగేశ్, కందుల హనుమంతు, నీల అయిలయ్య పాల్గొన్నారు.

## మతోన్మాద బీజేపీని ఓడించాలి

- సీఐటీయూ ఆలిండియా కోశాధికారి సాయిబాబా


మాట్లాడుతున్న సీఐటీయూ ఆలిండియా కోశాధికారి సాయిబాబా

భువనగిరి అర్బన్, మే 6 : మతోన్మాద, కార్మిక వ్యతిరేకి బీజేపీని చిత్తు చిత్తుగా ఓడించాలని సీఐటీయూ ఆలిండియా కోశాధికారి .సాయిబాబా కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం భువనగిరి సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో కార్మికవర్గం చైతన్యవంతంగా ఆలోచించి ఓటు వేయాలని కోరారు. బీజేపీ 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికుల పని గంటలను 8 నుంచి 12 గంటలకు పెంచి నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చిందన్నారు. కార్మికుల రోజువారీ వేతనం రూ.178 మాత్రమే సరిపోతుందని చెప్పిన బీజేపీ అభ్యర్థులను ఓడించాలన్నారు. రాష్ట్రంలో ప్రతి కార్మికుడి సమస్యపై పోరాడిన జెండా సీఐటీయూ అని గుర్తు చేశారు. సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, కార్యదర్శి వెంకటేశ్, కోశాధికారి వంగూరి రాములు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం, సహాయ కార్యదర్శి కృష్ణ, శ్రీను పాల్గొన్నారు.

### వైద్య శిబిరం

బొమ్మలరామారం, మే 6 : మండలంలోని చీకటిమామిడిలో పీపీఆర్ స్మార్ట్ ఫార్మసీ, పద్మసాయి డెంటల్ క్లినిక్, వాసవి ఆప్టికల్స్, హియర్ జాప్, లైయన్స్ క్లబ్ కాప్రా వారి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత కంటి ఆపరేషన్ కోసం 15 మందిని సిఫారసు చేశారు. కార్యక్రమంలో వైద్యులు దినేశ్, అనిల్, విజయ్‌కుమార్, శ్రీదేవి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### పారిశుధ్య పనులు

ఆత్మకూరు(ఎం), మే 6 : గ్రామ పరిశుభ్రతలో భాగంగా మండల కేంద్రంలోని ప్రతి వీధిలో పారిశుధ్య పనులు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి తుమ్మల ఆనంద్‌కుమార్ సూచించారు. సోమవారం గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామంలోని ప్రధాన వీధుల వెంట ఉన్న మురుగు కాల్వలను శుభ్రపర్చి కలుపు మొక్కలను తొలగించారు.

### నగదు పట్టివేత

భువనగిరి అర్బన్, మే 6 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో వాహనాల తనిఖీలు కొనసాగుతున్నాయని డీసీపీ రాజేశ్‌చంద్ర తెలిపారు. సోమవారం చేపట్టిన వాహనాల తనిఖీలో రూ.1,22,50,030, 4189.81 లీటర్ల మద్యం, 5.91 కేజీల గంజాయి, 53 జిలెటిన్ స్టిక్స్, 6,925 ఐడిల్ బూస్టర్లు, 658 మంది బైండోర్‌తో పాటు 14 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనుమతి లేకుండా నగదు, మద్యం తరలించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

### శ్రీచైతన్య పాఠశాలకు అనుమతి లేదు : ఎంఈఓ

వలిగొండ, మే 6 : మండల కేంద్రంలో శ్రీచైతన్య పాఠశాలకు ప్రభుత్వ అనుమతి లేదని మండల విద్యాధికారి శ్రీధర్ సోమవారం ఒక ప్రటనలో తెలిపారు. శ్రీచైతన్య విద్యాలయం పేరిట కొందరు అడ్మిషన్ల కోసం ప్రచారం చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, ఆ పేరున విద్యాశాఖ ఎలాంటి అనుమతి ఇవ్వలేదని, తప్పుడు ప్రచారాన్ని నమ్మి తల్లిదండ్రులు, విద్యార్థులు మోసపోవద్దని పేర్కొన్నారు.

### విద్యుత్ సమస్యలపై సమాచారం ఇవ్వాలి

–విద్యుత్ శాఖ ఏఈ సతీశ్

చౌటుప్పల్, మే 6 : వేసవి దృష్ట్యా మున్సిపాలిటీలో విద్యుత్ సమస్యలు తలెత్తితే విద్యుత్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని విద్యుత్ శాఖ ఏఈ రాజుల సతీశ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గాలివానలకు సైతం ఇబ్బంది కలిగితే తమ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో సమస్యల పరిష్కారం కోసం 7901099560 నంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

### ఆర్థిక సాయం

సంస్థాన్‌నారాయణపురం, మే 6 : మండలంలోని గుజ్జ గ్రామానికి చెందిన రైతు చాపల వెంకటేశ్‌కు చెందిన రెండు పశువులు ఆదివారం పిడుగుపాటుకు గురై మృతి చెందాయి. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకుడు చలమల్ల కృష్ణారెడ్డి సోమవారం రైతు కుటుంబాన్ని పరామర్శించి రూ.30 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట శ్రీనివాస్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, శ్రీను, మల్లికార్జున్‌రెడ్డి, నర్సింహ పాల్గొన్నారు.

## ‘పది’లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రభుత్వ విప్ సన్మానం


విద్యార్థులను సన్మానిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం), మే 6 : పదో తరగతి ఫలితాల్లో మండల కేంద్రానికి చెందిన పాశం దక్షిత 10జీపీఏ, నోముల లోహిత 9.5 జీపీఏ, రాచమల్ల బాలాజీ 9 జీపీఏ సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన వీరిని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సోమవారం యాదగిరిగుట్టలోని ఆయన నివాసంలో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు యాస లక్ష్మారెడ్డి, జన్నాయికోడె నగేశ్, పీఏసీఎస్ డైరెక్టర్ నోముల వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు అనంతరెడ్డి, హన్మంత్, సిద్ధులు, మల్లేశం పాల్గొన్నారు.

## రోజూ ఉపాధి హామీ పనులు జరుగాలి : ఎంపీడీఓ


ఆత్మకూరు(ఎం) సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ నిరంజన్‌వలీ

ఆత్మకూరు(ఎం), మే 6 : మండలంలోని ప్రతి గ్రామంలో, ప్రతిరోజూ ఉపాధి హామీ పనులు జరుగాలని ఎంపీడీఓ నిరంజన్‌వలీ సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో ఉపాధి హామ పనులపై సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పని ప్రదేశంలో కూలీలందరికీ నీడతోపాటు మంచి నీటి వసతి కల్పించాలన్నారు. సమావేశంలో ఎంపీఓ పద్మావతి, ఏపీఓ రమేశ్ పాల్గొన్నారు.

## మేము బీఆర్ఎస్‌లోనే ఉన్నాం : యాదవ సంఘం డైరెక్టర్లు


యాదవ సంఘం డైరెక్టర్లకు గులాబీ కండువా కప్పుతున్న బీఆర్ఎస్ నాయకులు

మోత్కూరు, మే 6 : తాము బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నామని, కాంగ్రెస్‌లో చేరామని ఆ పార్టీ నాయకులు ప్రచారం చేసుకోవడం విడ్డూరమని మున్సిపాలిటీ పరిధిలోని యాదవ సంఘం డైరెక్టర్లు జటంగి రాములు, చిర్రబోయిన రాములు అన్నారు. సోమవారం గ్రామంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పొన్నెబోయిన రమేశ్ సమక్షంలో సమావేశమై వారు మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు మాయ మాటలు చెప్పి తప్పుడు ప్రచారాలు చేసి తమను కాంగ్రెస్‌లో చేర్చుకున్నట్లు చెప్పుకోవడం విచారకరమన్నారు. వారి తప్పుడు మాటలను తట్టుకోలేకపోతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు కొండ సోంమల్లు, యాదవ సంఘం అధ్యక్షుడు నల్ల మధుయాదవ్, తాడూరి అనంతరెడ్డి, నంది కృష్ణారెడ్డి, నల్ల మల్లయ్య, ఏనుగుల మల్లయ్య, వర్రె రాములు, జటంగి పరశురాములు, ఎర్రోజు యశ్వంత్‌చారి పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో రెండు గేదెలు మృతి

గుండాల, మే 6 : మండలంలోని పెద్దపడిశాలలో సోమవారం విద్యుదాఘాతంతో రెండు గేదెలు మృతి చెందాయి. గ్రామానికి చెందిన నత్తి కృష్ణకు చెందిన గేదెలు రోజు వారీగా మేతకు వెళ్తున్న క్రమంలో వ్యవసాయ పొలంలో విద్యుత్ వైర్లు తెగి పడి గేదెలకు తగలడంతో రెండు గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. బాధితుడు కృష్ణ మాట్లాడుతూ విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే గేదెలు మృతి చెందాయని, వాటి విలువ రూ.2 లక్షలు ఉంటుందని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరారు. అలాగే పాచిల్ల గ్రామంలో కంబాల కుమార్‌కు చెందిన మేక విద్యుదాఘాతంతో మృతి చెందింది.